# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.30.07.2025.

## ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరించిన అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు.

ఈ రోజు పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం లోని అడ్మిన్ డి.సి.పి. గారి కార్యాలయం నందు ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ సందర్భంగా బాలలు మహిళల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా కలిసి పోరాడుదాం అనే పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా అడ్మిన్ డి.సి.పి. గారు మాట్లాడుతూ..... బాలలు మహిళలు అప్రమత్తంగా ఉండాలని, అక్రమ రవాణాపై ప్రజలందరిలో అవగాహన, చైతన్యం మరింత పెంచాలని, అందరి సహకారంతోనే మానవ అక్రమ రవాణా నిర్మూలన సాధ్యమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. గారితో పాటు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీమతి కే వాసవి, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్–AHTU టీం సభ్యులు మరియు ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, విజయవాడ జిల్లా కోఆర్డినేటర్ శ్రీ అరవ రమేష్ గారు. తదితరులు పాల్గొన్నారు.

@@@@